# యజమాని

## యస్వీ జోగారావు

ఒక హోటలు యజమాని కొత్తగా ఒక వంట పుట్టిని వేసుకుంటూ అతగాడితో ఇలా ఇంటర్వ్యూ చేశాడు:

'ఏం నువ్వు నమ్మకంగా పని చెయ్యగలవుటయ్యా?'

'ఓ పదేళ్లు వకీలు వెంకయ్యగారింట మోతమోయించేశానండి. పదార్థాలు పడేసే దాతవుండాలిగాని వంట పాడవమన్నా పాడవదండి, నా చేతిమజా!'

'దానికేం, గొప్పవారింటి సొంతపని. సంతర్పణ వంటలెప్పుడేనా చేశావా?'

'దం చేశానండి. పంతులుగారింట్లో చాలా కథా కార్యాలూ జరిగేయి. వారు సంతర్పణలుకూడా సొంతంలాగే భేషుగ్గా చేయించేవారండి'

'ఓయబ్బో మా ఘటికుడిలాగున్నావు. ఆ భేషులూ గీషులూ మాకక్కరలేదుగాని సత్రంవంటలలో ఏమైనా అనుభవం ఏడిసిందా అది చెప్పు!'

'చిత్తం ఆ యేసుపేదో యిహా మీద యిక్కడే ఏడవాలి. సత్రం భోజనం ఎరుగుదునండి'

'సంతోషించాం!'

'చిత్తం. రకరకాల మిఠాయిల తయారులో ఆరిందాననిపించుకున్నానండి. ముందుగానే రుచిచూసుకుని మరీ చేస్తానండి తరవాత మాటరాకుండా'

'అహాఁ! అలాగా! అయితే దయచేసి తమరు ఫలహారాల సెక్షనుకి పోవద్దు. భోజనాల సెక్షను చూద్దురుగాని.'

'ఏదైనా ఫర్వాలేదండి. అదీ అలాగే, అంటే రకరకాలు అన్నీ మాంచి రుచిగా చేస్తానండి'

'నీ రుచులెవరిక్కావాలోయ్'

'మన హోటల్లో భోజనం చేసేవాళ్లందరికీను'

'వాళ్ల సంగతి నాకెందుకోయ్. వాళ్లుగాని రుచి మరిగితే పదార్థాలిట్టే అయిపోతూ వుంటాయి. ఇదుగో చెబుతున్నా విను. ఆ రుచిపచులూ, రకరకాలూ, కరకరాలూ యీ చాకచక్యాలేమీ మాకక్కరలేదు. మాకు కావలసిందల్లా మేమిచ్చే పదార్థాల్లో ఏమీ దాచుకోకుండా, దాచవెయ్యడానికి తగినంత యిస్తామని కాదు, కూరో కూడో ఏవో యింత లకోటా, ఆ తొక్కా తోలూ చెక్కా, తగుళ్లూ మిగుళ్లతో కలగూరగంపపులుసూ..."

'ఇహ అర్థమైందండి తమవుద్దేశం. అదెంత పనండి!'

'మాటలతో గాదు, విను మళ్లీ చెబుతున్నాను. ఒక కూరగాయ పాడవుతుందనుకో...'

'అసలు కొంత పాడైనవే కొంటాం గదండి, చవకగా వస్తాయని'

'అదిగాని వాడిపోతే కూట్, మాగిపోతే చెట్నీ, కుళ్లిపోతే కుళంబు...'

'మరి చెప్పనక్కరలేదండి. వివరాలన్నీ కళ్లకు గట్టినట్టు ఆనాయండి'

'గ్రహింపు అంటే అలావుండాలి! సరే గాని పంతులుగారు, నీకు నెలకెంత యిచ్చేవారు?'

'ముప్ఫైఎనిమిదండి'

'ఆ యెనిమిది మాటకేంలే, నేనూ యిస్తాను ముప్ఫై, వకీలుగారిని వాకబుచేసి. నీ చాకచక్యం, తూనాబొడ్డు. నీ నమ్మకం చూసి. అసలు నీకు రెండుపూట్లా మరి భోజనం కూడా యిక్కడేగదూ.'

'వకీలుగారింట్లోనూ రెండుపూట్లా భోజనం చేసేవాడినండి. పంతులుగారి పాన్‌దాన్‌లోవి నాలుగు కవటాకులు సంగ్రహించుకుని రోజూ తాంబూలం కూడా అక్కడే వేసుకునేవాడినండి.'

'ఆ అంతవాడివి అవుదువు.'

'బాబ్బాబు ఆ యెనిమిదీ తీసేయకండి. పిల్లలవాడిని, కనికరించండి అనడానికి పిల్లలు లేరుగానండి, ఏవో నాబోటివాడి కుండవలసిన ఖర్చులు నాకూ వున్నాయి చాలా.'

'ఆ యెనిమిదీ బహుశా నీకు ఇంక్రిమెంట్లుగా వచ్చివుంటాయి. మరి నీ వెనకటి సర్వీసు ఇక్కడ లెక్కరాదుగా. అదీగాక వకీలుగారింట్లో నువ్వు సాయశక్తులా వంట ఎంతో బాగా చేస్తేకదా యిచ్చేవారు డబ్బు. నువ్విక్కడ బాగా చెయ్యడానికని అంత శ్రమపడనక్కరలేదుగా. అయినా నీ ప్రయోజకత్వం చూసి నేనూ యిస్తానులే. కాని నాకు నచ్చకపోతే నా యిష్టం వచ్చినపుడు తీసేస్తాను తెలిసిందా? అసలు పంతులుగారు పదేళ్లబట్టి పనిచేస్తున్న నిన్నెందుకు తీసేశారు?'

'ఆయన కీమధ్య నామీద నేదో అనుమానం తగిలింది. అంటే దొంగవనికాదు సుమండీ. అక్కడక్కడ సంసారి కొంపల్లో వంటవాళ్లను గురించిన వాడుక అనుమానం వుంది గదండీ. మొన్న నా విషయంలో, అంటే నేను పెద్ద నిబద్ధికుణ్ణని చెప్పడంగాదు గానండి, ఆయన వుత్తి అపోహ పడ్డారు. ఇంతకీ యిక్కడ మన సొంతం ఎవరూ లేరు గదండీ అంచాత ఆ అభ్యంతరం వుండదనుకుంటాను'

'అయినా కాస్త వాళ్లు దగ్గిర పెట్టుకుని మసులుకోవాలి'

'చిత్తం'

'ఆ పప్పు రుబ్బుతోందే సుబ్బులు. దాన్నడుగు, నీ పనులేమిటో చెబుతుంది'

'చిత్తం' అని లోపలికి వెళ్ళాడు నారాయణ. సుబ్బులు కూచునే పనులు పురమాయిస్తోంది. 'నువ్వు లే. పప్పుకూడా నేనే రుబ్బేస్తా' నన్నాడు నారాయణ. ఇంతలో అప్పలకొండ నీళ్లకావిడ మోసుకొచ్చి గంగాళందగ్గర దించి బిందెలు తియ్యడానికి ఉక్కై లాసిలిస్తున్నాడు. అతగాడితో సుబ్బులు 'ఈనే మాఁవాఁ! మన కొత్త వంటపంతు'లని పరిచయం చేసింది. అప్పలకొండ నారాయణతో 'దండాలు పంతులుగోరూ' అన్నాడు. నారాయణ 'దండాలు నాకెందుకోయ్. అయ్యగారికి పెట్టవోయి' అన్నాడు. 'అబ్బో యీ అయ్యగోరికి దండాలు పనికిరావండి' అన్నాడు అప్పలకొండ. అవతల మరో నౌకరి కుర్రాడు పోలయ్య పొయ్యి రాజేస్తున్నాడు. నారాయణను ఎసరెక్కించమని హెచ్చరించింది సుబ్బులు. నారాయణ కచ్చ బిగించాడు.

నారాయణ అయ్యగారి ఆజ్ఞ తూచా తప్పకుండా పనిచేసుకుపోతున్నాడు. కాలేజీ కుర్రాళ్ల కతని వంటలేమీ సయించక హోటలు యజమానితో ఫిర్యాదులు చెయ్యడం మొదలెట్టారు. ఒకనాడాయన తానేమీ ఎరగనట్లు కాలేజీ కుర్రాళ్లెదుటే నారాయణని నానా చీవాట్లూ వేశాడు. నారాయణ జవాబు చెప్పకుండా గుటకలు

(౪౩-వ పేజీ చూడండి)



లక్ష్మి, గారెలతో పండగనాడు ప్రేయసి యింట్లో విందు భోజనం చేస్తున్నాడు రాముడు
అన్నపూర్ణావారి ‘దొంగరాముడు’లో గౌరీపతిశాస్త్రి, నాగేశ్వరరావు, సావిత్రి

## ★ యజమాని ★

‘అన్నట్టు సుబ్బులూ వారంరోజులాయనా పీకుదాను అలాగే తోమకుండా వుంచేశావు ఏదీ మేడమీదకెళ్లి తీసుకొచ్చి కాస్త తోలిచేసిపెట్టు’ అని యజమాని కంఠం వినిపించింది సరసర మెట్లెక్కుతున్న మెట్టెల చప్పుడు వినిపించింది. ఆ వెంటనే మరొకరుకూడా మేడనెక్కుతున్నట్టు అలికిడైంది నారాయణ దీపం ఆర్పేసి చాలాసేపైంది. కిటికీ దగ్గర నక్కి చూస్తున్నాడు ఉండుండి అతని చెవికి ‘మంచి మర్యాదస్తుడివే వొదలవయ్యా’ అన్న మాటలు వినిపించాయి నారాయణ సరసరా తలుపు తీసుకుని వీధిలోకి వెళ్లాడు. ఆ మలుపులో కనిపించాడు కావిడితో అప్పలకొండ నారాయణ వెళ్ళి అతని చెవిలో ఏదో చెప్పాడు ఇద్దరూ దొడ్డిగుమ్మం వేపు నడిచారు అప్పలకొండ కావిడి దింపి లోపలికి వెళ్లబోతున్నాడు

‘బిందె లిక్కడ వుండనీ నేను చూస్తాను బద్దికి నేను పూచీపడను అది తీసుకెళ్లు’ అన్నాడు నారాయణ

ఇంకా నారాయణ ఇలా చుట్ట ముట్టించాడో లేదో ‘అమ్మ బాబో చచ్చాన్రా నారాయణా!’ అన్న మాటలు వినిపించాయి నారాయణ లోపలికి రెండడుగులు వెయ్యబోయేసరికి అప్పలకొండా సుబ్బులూ వస్తున్నారు సుబ్బులు నారాయణకేసి చూసి నవ్వేసి వూరుకుంది ‘ఈయాల దొరికాడు’ అంటూ విసురుగా కావి ఎత్తుకున్నాడు అప్పలకొండ సుబ్బు లనుసరించింది ఆ వేళ అప్పలకొండ మాటల్లోని అంతర్యం ఇవాళ గ్రహించాడు నారాయణ ఓసారి యజమాని ఎలావున్నాడో చూద్దామని మేడమీదికి వెళ్లాడు. ఆయన మంచం మీద చేరబడిపోయి ముక్కుపట్టుకొని ‘అబ్బా’ అంటున్నాడు

నారాయణను చూడగానే ‘ముక్కెలా చేశా విరంతాను?’ అని కన్నుతున్నాడు

‘అప్పలకొండండి వాడు మా పెద్ద ముక్కోపి’ అన్నాడు నారాయణ, నిమ్మకంగా

‘రేపటినుంచీ మీ ముగ్గురూ ... రానక్కరలేదు’

‘తక్కినవాళ్లుకూడా రారు ... అందరూ నామాటమీద వుంటారు. ... కలిసి ఒక చిన్న హోటలు పెట్టు... ఎవరికివారే యజమాని మాకు నౌకర్లం ఇక మీ దొడ్డితలుపేను’ అని విసురుగా వెళిపోయాడు నారా...

Printed and Published for Nageswara Rao Estates Ltd, by S Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor, S Sambhu Prasad.